# పరీక్ష



*అభిమానంతో సాన్నిహిత్యం, అనుబంధం పెరగడం సహజమే. కాని అభిమాన పాత్రుడైన వ్యక్తి ఆదర్శస్థాయి అందుకోవాలని ఆశించడం వివేకమనిపించుకోనదు.*

---

**జీవితంలో** ఎన్నో అనుభవాలను ఎదురుకుంటాం. కానీ ఈ అనుభవాల్లో మన భావ వేగానికి కళ్ళెం వేసి పరీక్షించేవీ, మన దృక్పథాలమీద ప్రభావం చూపించేవీ బహు కొద్ది. నాకిలాంటి అనుభవాన్నిచ్చిన వ్యక్తుల్లో కృష్ణ ఒకడు.

కృష్ణ నా విద్యార్థి.

కాలేజీ చదువుతో మంత్రంగా నైనా ముట్టజెప్పిన విజ్ఞానం వల్లా, కథలు వ్రాయటం కోసమని ఇంతవరకూ ప్రపంచాన్ని పరిశీలించి సంపాదించిన విజ్ఞానం వల్లా జీవితపథంలో తారస పడ్డ మనుషులను ఒక రకంగా అర్థం చేసుకోగలను—మొదటి తరగతి కుర్రాడు పుస్తకాన్ని కూడి కూడి చదివినట్టుగా. ఇదే పద్ధతిలో విద్యార్థిగా నా సమీపానికి వచ్చిన కృష్ణను కూడా చదివేయ బోయాను. ఆ విధంగా కృష్ణ వ్యక్తిత్వం లోంచి నేను చదివిన పాఠం ప్రకారం, కృష్ణ నెమ్మదైన మనిషి. ధనం తప్ప విద్యార్థికి కావలసిన మిగతా అర్హతలన్నీ ఉన్నవాడు. మెత్తటి హృదయం ఉన్న వాడు. కృష్ణను గురించి ఇలా నేను వేసుకున్న అంచనా ఇప్పుడు ఈ విచిత్రానుభవం తర్వాత కూడా ఏమీ భంగం కాలేదు. కాని ఈ సంఘటన మానసిక విజ్ఞానంలో మరో మారుమూల పుటను నాకు విప్పిచూపి, నేను నేర్చుకోవలసింది ఇంకా చాలా ఉందని చెప్పింది.

ఈ అవాంఛనీయ సంఘటనకంతా మూల కారణం ఎక్కడ ఉందా అని తరచిచూస్తే, అది కృష్ణపై నేను అదనంగా చూపిన వాత్సల్యమే నేమో ననిపిస్తుంది. అయితే నేని వాత్సల్యాన్ని కనబరచింది పాక్షిక దృష్టితో కాదు. కాలేజీ ప్రిన్సిపాలుగా, ఒక సంస్థ లక్ష్యాన్ని తీర్చిదిద్ద వలసిన నాకు, అలాంటి పాక్షిక దృష్టి ఉండటానికి వీల్లేదు. నాకు తెలిసినంతవరకూ దానికి నేను అతీతుణ్ణి కూడా. కాని ప్రిన్సిపాలుగా కాక, మానవుడుగా సహజమైన ఇష్టాయిష్టాలూ, వ్యక్తిగతమైన స్నేహబంధాలూ నాకున్నాయి. ఈ దృష్టితోనే కృష్ణను అభిమానించాను. ఈ అభిమానం అతణ్ణి దగ్గరగా తెచ్చిన కొద్దీ, అతడికీ నాకూ మానసికంగా చాలా సామీప్యంఉన్నట్టు తోచింది. ఫలితంగా నేను అతడి భవితవ్యానికి



ఒక స్థాయిని ఊహించి, ఆ స్థాయికి అతడు చేరుకోవాలని ఆశించాను. ఇదంతా మనిషికీ మనిషికీ మధ్య పెరిగే మైత్రీబంధమే. ప్రిన్సిపాలుగా నా వ్యక్తిత్వానికి ఇందులో ఏ మాత్రం జోక్యం లేదు.

కాని ఇదంతా ఓ విచిత్ర పరిణామానికి దారి తీసింది.

అవును మరి; ఏ విషయంలోనైనా మన ఆలోచనలకూ, ఆదర్శాలకూ అనుగుణంగా పరిసరాలు నడవనీవు. కృష్ణమీద నేను చూపిన వాత్సల్యాన్ని చాలా మంది—కనీసం ఇద్దరు—తప్పుగా అర్థం చేసుకున్నారు. వాళ్ళు లెక్చరరు కృష్ణారావూ, ఫైనలియరు విద్యార్థి సుబ్బారెడ్డీ. తప్పుగా అర్థం చేసుకున్నారో, లేక అర్థంచేసుకునే తప్పుగా ప్రవర్తించారో దురూహ్యం. ఏమయితేనేమి? ఇన్ని విపరీత కథాసంవిధానాల ఫలితమే ఇప్పుడీ ఫిర్యాదు.

ఆ ఫిర్యాదు—కృష్ణ కాలేజీ లైబ్రరీ పుస్తకాలు కొన్ని దొంగిలించాడని. ఆ పుస్తకాల పేర్లు కూడా వ్రాసి ఉన్నాయి. అన్నీ 'లిటరేచర్' పుస్తకాలు. ఈ ఫిర్యాదుకు సూత్రధారులు కృష్ణారావూ, సుబ్బారెడ్డీ. ఈ విషయాన్ని వాళ్ళు దాపరికంగా ఉంచదలచినట్లు లేదు. సుబ్బారెడ్డే స్వయంగా ఫిర్యాదు తెచ్చి నా చేతి కిచ్చాడు. వాళ్ళిద్దరికీ కృష్ణ అంటే గిట్టదు. సుబ్బారెడ్డి, కృష్ణ సహాధ్యాయి.

ఇలాంటిది జరుగుతుందని కలలోనైనా అనుకుని ఉండకపోవటంవల్ల, ఆ ఫిర్యాదు చూచినప్పుడు నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను.

"ఏమిటిది రెడ్డీ?" అన్నాను.

"దాన్లో పేర్కొన్న పుస్తకాలన్నీ కనబడటం లేదు మాస్టారూ!"

"అలాగని...?"

"కృష్ణగారి మీద అనుమానంగా వుందండీ. నాకే కాదు. చాలా మందికి" అన్నాడు రెడ్డి. 'చాలామందికి' అని సుబ్బారెడ్డి ఎలా అనగలుగుతున్నాడో నాకు తెలియదు. ఎందుకంటే లిటరేచరు బియ్యేలో ఉన్నవాళ్ళే నలుగురు. ఆ నలుగురైనా రెడ్డితో చేరుతారన్నది సందేహాస్పదం. సంవత్సరం ప్రారంభం నుంచి కూడా వాళ్ళు రెడ్డి ప్రవర్తనను గురించి సరాసరి నా దగ్గరికే వచ్చి ఫిర్యాదు చేస్తుండే వాళ్ళు. నేను గమనించినంత వరకూ వాళ్ళల్లో ఎవ్వరికీ—వాళ్ళలోనే కాదు, కాలేజీలో రెడ్డిని ఎరిగిఉన్న వాళ్ళలో చాలా మందికి—రెడ్డి మీద మంచి అభిప్రాయం లేదు.

అయితే ఆ 'చాలా మంది' ఎవరు? ఇతర క్లాసులలో వాళ్ళా? సుబ్బారెడ్డి శ్రీమంతుడు. డబ్బుతో కొండమీద కోతిని తేవచ్చునన్న నమ్మకం ఉన్న వాడు. డబ్బు ఎరచూపికానీ, మరోవిధంగా కానీ సుబ్బారెడ్డి వాళ్ళను కూడగట్టుకున్నాడా? ఇదే నిజమైతే వాళ్ళు కూడా శిక్షార్హులు. ఒక క్లాసు విషయంలో, ఒక ప్రత్యేక శాఖ విషయంలో కలిగించుకోవలసిన అవసరం వాళ్ళకేమిటి గనుక?

ఏమయినా, ఈ వ్యవహారం ఇలా నానుడుగా ఉండిపోవడం మంచిది కాదు. అది కాలేజీకే చెడ్డపేరు. ఇందులో ఉన్న పుట్టుపూర్వోత్తరాలన్నీ సమూలంగా బయటికి లాగి చెడును శిక్షించవలసిన బాధ్యత ప్రిన్సిపాలునైన నా మీద ఉంది.

అందుకే రెడ్డి నడిగాను:

"ఎవరా చాలామంది?"


రెడ్డి తటపటా యించాడు.




నెలకు రూ. 200 సంపాదించండి

డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ గైడ్ ఫ్రీ హేండ్ డ్రాయింగ్, స్టెన్సిల్, కలర్ స్కీముతో పెయింటింగ్ వర్కు నేర్చుకోడానికి 352 బొమ్మలతో పూర్తి గైడు ధర రు. 6—దినితో మీరు మంచి డ్రాఫ్ట్స్‌మన్, డ్రాయింగు మాస్టరు, పెయింటరు డిజైనరు, ఆర్టిస్టు కావచ్చును. ఎంబ్రాయిడరీ డిజైను బుక్కు 250 డిజైనులతో ధర రు. 5—

ILFA BOOK DEPOT (PT. 3)
Rafahganj, Aligarh (U.P.).








# పరీక్ష

"విద్యార్థులు మాస్టారూ!" అన్నాడు.

నాకు మండిపోయింది, ఈ విషయంలో రెడ్డి అబద్ధం ఆడుతున్నాడని తెలిపోవడం వల్ల.

"రెడ్డి! నీ ప్రవర్తనకు నీకే సిగ్గు పుట్టటం లేదూ? నేనే నీ స్థానంలోఉంటే చదువు మానుకుని వెళ్ళేవాణ్ణి! బి. ఏ. ఫైనలియరు చదువుతున్నావు. మనిషికి కావలసిన కనీసపు సంస్కారం ఎలాంటిదో అర్థం చేసుకొని, నీ వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దుకోవలసిన దశయిది. అలాంటిది ఇప్పుడు నువ్వు ఒక లోటి విద్యార్థి మీద ఫిర్యాదు చెయ్యటానికి బయల్దేరు తున్నావు. ఇది నువ్వు చెయ్యవలసిన పనికాదు" అన్నాను.

రెడ్డికి ఉడుకుమోత్తనం వచ్చింది.

"మీ రిలా మాట్లాడటం బాగులేదు మేస్టారూ" అన్నాడు.

"షటప్" అన్నాను రెచ్చిపోయి. అవి నేను కొత్తగా ప్రిన్సిపాల్‌గా ప్రమోట్ అయినరోజులు. యువకరక్తపు వాడి, వేడి అప్పటికింకా తగ్గలేదు.

మరుక్షణంలో కోపపు పొంగు కాస్త చల్లారాక నన్ను నేనే సంబాళించుకుని అన్నాను:

"రెడ్డి! ఎవరి దగ్గర నిలబడి మాట్లాడుతున్నావో గుర్తు తెచ్చుకొని మసలటం నీ భవిష్యత్తు కెంతైనా మంచిది. నేను మాట్లాడుతున్నది బాగుందో, బాగులేదో నిర్ణయించి చెప్పగలిగే తాహతు నీకు లేదు. సరే, ఇందాకా నీతోబాటు ఇంకా చాలా మందికి కృష్ణమీద అనుమానంగా ఉందన్నావుగదా! ఆ చాలా మందీ ఇలా తెర వెనుక ఉండిపోయి నీ ఒక్కడిచేతా నాటకం ఆడించటం నేనొప్పుకోను. పై పెచ్చు అది నీకు అన్యాయం చేసినట్లవుతుంది కూడా. అందువల్ల ఈ విచారణలో నీతోబాటువాళ్ళు కూడా నాకు చేతనైన సహకారం ఇవ్వవలసి ఉంటుంది. వాళ్ళ పేర్లు రాసివ్వు" అన్నాను.

రెడ్డి అయోమయంలో పడ్డాడు. కృష్ణ మీద, తనతోబాటు చాలా మందికి అనుమానంగా ఉందని అతడు చెప్పింది మాటికి మూడు పాళ్ళు అబద్ధం కావటంవల్ల, అతణ్ణి ఊపిరాడ నియ్యకుండా నొక్కి పట్టేందుకు నేను ఉపయోగించిన అస్త్రం బాగా పని చేసింది.

రెడ్డి తలవంచుకున్నాడు. నేలమీదికి చూపులు సారించాడు. అతడి మొహం వేపు చూశాను. పూర్తిగా కళావిహీనంగా ఉంది. ఇలాంటి దాగుడు మూతల వ్యవహారాల్లో తరచుగా నే నవలంబించే కఠోరమైన ధోరణి రెడ్డికి కొత్తకాదు. ఆ మధ్య ఓమారు రెడ్డి తన పట్ల వెకిలిగా ప్రవర్తిస్తున్నాడని బి యస్సీ చదువుతున్న డాక్టరుగా రమ్మాయి వళిని ఫిర్యాదుచేసినప్పుడు, నేను తీసుకున్న చర్యను రెడ్డి ప్రత్యక్షంగా అనుభవించిఉన్నాడు కూడా. అందువల్ల కొన్ని భయపడ్డట్లు కనిపించాడు.

నేను అందుకున్నాను:

"చూశావా! నీ ఫిర్యాదును సమర్థించుకోవటానికి ప్రారంభంలోనే అబద్ధాలాడటానికి నేను కాడ లేటు నువ్వు. దీనివల్ల నువ్వు ఈ ఫిర్యాదులో నీకు ఉండవలసిన నైతిక బలాన్ని పూర్తిగా కోల్పోయావు. అందుచేత ఇందులో నిన్ను కూడా ఓ ముద్దాయిగానే పరిగణిస్తాను. అంతేకాదు. నిన్ను తోలుబొమ్మగా రంగం మీద వుంచి నాటక మాడాలని చూస్తున్న వ్యక్తులే ఒకరిద్దరైనా తెరవెనక ఉంటే వాళ్లను కూడా బయటికి లాగి, ఇకపై ఇలాంటి విషయాల్లో జొరబడి కాలేజీకి మచ్చ తేకుండా మంచి గుణపాఠం నేర్పిస్తాను."

ఈ మాటలు ఎవర్ని ఉద్దేశించి అన్నానో రెడ్డికి తెలుసు; తెలియాలనే నే నన్నది కూడా.

రెడ్డి మాట్లాడలేదు.

"ఏం, ఇష్టమేనా?" అన్నాను.

"ఇష్టమే మాస్టారూ!"

"సరే.... ఇహ వెళ్ళు" అని, రెడ్డి తీసుకు వచ్చిన ఫిర్యాదునుచూడటంలో నిమగ్నుడయ్యాను. అదో అర్జీలా ఉంది—రెండు పేజీల పొడుగున. చివరన, కనబడని పుస్తకాల పేర్లు వ్రాసిఉంది. అన్నీ విమర్శనా గ్రంథాలు. బ్రాడ్లీ, బెథెల్, లీవిస్ మొదలైన ప్రముఖ విమర్శకులు వ్రాసినవి. లిటరేచర్ విద్యార్థులకు ఆ పుస్తకాలుప్రాణంతో సమానం. వాళ్లు షేక్స్‌పియర్‌మీద జవాబు వ్రాసినా, ఇలియట్ కవిత్వం మీద వ్యాఖ్యానం చేసినా ఆయా రచయితల పుస్తకాల్లోంచి ప్రమాణం తెచ్చుకోకుండా వ్రాయడం అసాధ్యం.

ఇలాంటి అవసరమైన పుస్తకాలు పోవటం చిత్రంగానే ఉంది!

అదలా ఉంచి, ఆ ఫిర్యాదు వ్రాసిన ధోరణి చాలా అసహ్యంగా, గర్హనీయంగా కనిపించింది. పుస్తకాలు ఫలానావి పోయినాయనటం ఒక ఎత్తూ, అవి ఫలానా వ్యక్తి తీసినట్టు అనుమానంగా ఉందనటం ఒక ఎత్తూను. ఒకవేళ ఆ వ్యక్తి మీద అనుమానంగా ఉన్నా, ఆ విషయాన్ని ఇలా వ్రాతమూలకంగా తేవటం క్షమించరానిది. ఇది ఉభయ పక్షాల మీదా చాల విపరీతమైన ప్రభావాన్నిస్తుంది.

ఫిర్యాదు పూర్తిగా చదివాను. నవ్వుకున్నాను. మనుష్యులెంత చిత్రమైన వాళ్లు! బాహ్యంగా సర్వ సాధారణమైన తరహాలో కనిపించే మనుషుల అంతస్తుల్లో ఎన్నెన్నో చీకటిలోతులు! ఫిర్యాదు అంతా రెడ్డి దస్తూరీ. కాని వ్రాయించింది కృష్ణారావని విస్పష్టంగా తెలిసిపోతూంది. ఎందుకంటే ఆభాష కృష్ణారావు ట్రేడ్‌మార్కే. కృష్ణారావు క్లాస్‌లో పాఠం చెబుతున్నప్పుడుగానీ, ఏదైనా వ్రాసినప్పుడుగానీ ఆయన ఇంగ్లీషు సాఫీగా నడవదు. వాక్యానికి నాలుగుచోట్ల కుంటు పడుచుంది. క్లాసులో పాఠం చెబుతున్నప్పుడు, ఏ మాట వాడితే ఏం ప్రమాదం వస్తుందోనన్నట్టు ప్రాణం బిగపట్టుకుని చెబుతుంటాడు. మరి ఇలాంటి కృష్ణారావే—నేను బి. ఎ. క్లాసుకు 'మిల్టను', 'షేక్స్‌పియరు' లాంటి ప్రధానమైన సబ్జెక్టులన్నీ నాకే ఉంచుకుని, తక్కువ రకం సబ్జెక్టులు తనకిస్తున్నానని నలుగురి తోటీ అంటుంటాడు. ఈ నాసిరకం చేష్టలు మానుకోవలసిందిగా ఒక్కసారి కృష్ణారావును ఆఫీసుకు పిలిపించి దులిపేయాలని ఉంది. సమయం రాలేదు.

'సరి ఇదీ ఒకందుకు మంచిదే. మనుష్యుల్ని గురించి కొత్త కొత్త సంగతులు తెలిసి వస్తున్నాయి' అని స్వగతం చెప్పుకున్నాను. ఫిర్యాదు కాయితాన్ని మడిచి ప్యాడ్‌లో దోపి తల పైకెత్తాను. రెడ్డి ఇంకా నిల్చునే ఉన్నాడు.

"ఏం రావాలి?" అన్నాను, మామూలు రిజర్వ్‌డ్‌నెస్‌తోనే.

"అబ్బే. ఏం లేదండీ!" అన్నాడు రెడ్డి.

"అయితే వెళ్ళు" అన్నాను.

రెడ్డి వెళ్ళిపోయాడు.

నేనెప్పుడూ విద్యార్థులపట్ల గానీ, ఉపాధ్యాయుల పట్ల గానీ చూపే కర్కశమైన ధోరణికే చాలా

## ఆశాజీవి

పి. వై. స్వామి

జీవిస్తుంది ప్రపంచం. నేనూ జీవిస్తున్నాను—జీవచ్ఛవంలా.
చుక్కాని లేని నా జీవిత నావ సమాజపు పిచ్చినియమాల
సుడి గుండాల మధ్య నలిగి పోతున్నా —
తెగిన గాలి పటంలా నా జీవన స్రవంతి ప్రవహిస్తున్నా —
నిరాశా నిస్పృహాల మధ్య జీవితం వేలాడ పోతున్నా —
జీవిస్తున్నాను నేనూ—జీవచ్ఛవంలా.
ఒక సారి
నా హృదయోద్యానవనంలో వికసించినవి ప్రేమ సుమాలు—
నా జీవన సహారాలో కన్పించిందొక అమృత స్రవంతి—
తంత్రులు తెగిన నా హృదయ వీణ సరిగమలు పాడింది.
అనంతమయిన నా యీ జీవిత పయనంలో తటస్థించిందొక
అమృతమూర్తి—
ఆమె గాఢపరిష్వంగంలో ప్రణయజలధిలో ప్రేమ
తరంగాల మధ్య తనివితీర ఈదులాడాను—
ఆమె అధరరసాస్వాదనలో అమరలోకాలు చవి చూశాను.
ఆమె కంటివెల్గులో నా జీవితగమనాన్ని పరికించాను.
ఆమె ఆసరాతో ప్రేమశిఖరా లధిరోహించి స్వేచ్ఛా వాయువులు
పీల్చాను—
ఆమె అందియల సవ్వడిలో అప్సరసల పాటలు విన్నాను.
గులాబీల సౌరభం, కనకాంబరపు మేనికాంతి—
సీతాకోక చిలుకలోని మృదుత్వం—వీటి కలయికే ఆమె—
ఆమే నేను—నేనే ఆమె. అయితే ఒకనాడు
సంధ్యచీకటి అంత్యసూర్యుని చిరువెల్గును ఆహారం చేసినట్లే
సమాజపు పిచ్చినియమాలు ఆమెను నా నుండి
దూరం చేశాయి.
వికసించవు ప్రేమసుమాలు!
ప్రవహించదు అమృతఝరి!
పాడదు హృదయవీణ!
అయినా జీవిస్తున్నాను—జీవచ్ఛవంలా.
అన్వేషిస్తున్నాను ఆమె కొరకు అవిరామంగా—

# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

## దీపావళి కథల పోటీ

### 1,200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

**మొదటి బహుమతి రు500లు: రెండవ బహుమతి రు300లు**

**మూడవ బహుమతి రు 200 లు**

**రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక రు 100 లు**

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన అరఠావు సైజులో 10–12 పేజీలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది | **1962 సెప్టెంబరు 25**

ఎడిటర్

టుంది. లోకంలో మన ధర్మాన్ని సవ్యంగా నిర్వహించటంలో కొండొకచో మనలోని 'నెగెటివ్' వ్యక్తిత్వాన్ని కూడా అమలులో పెట్టవలసి ఉంటుందని వీళ్ళు నాకు ప్రయోగాత్మకంగా తెలిపిడ చేశారు. దీనికి తోడు ఈ కాలేజీ విషయంలో ప్రభుత్వం వాళ్ళు నామీద ఉంచిన బాధ్యత గురుతరమైనది. ఈ బాధ్యతా నిర్వహణలో సంస్థ శ్రేయస్సుకోసం చివరకు నా వ్యక్తిత్వాన్నీ, గౌరవాన్నీ పణంగా పెట్టటానికూడా నేను వెనుదీయకూడదు.

రెడ్డి అలా అంతసె పక్కడ నిల్చోవటంలో విశేష మేదో ఉందనిపించింది. బహుశా ఆ ఫిర్యాదు చదివేటప్పుడు నా 'రియాక్షను' గమనించటానికి గావల్ను! నాకు నవ్వొచ్చింది. నా ఊహ నిజమయ్యే పక్షంలో, రెడ్డి కేవలం భ్రమలో ఉన్నాడన్నమాట. ఇలాంటి వాళ్ళు ఎన్ని పుతాలు వేస్తే మాపమాలు మనుష్యుల ధోరణికి రాగలరు?

అన్నిటినిమించి నన్ను చికాకు పెట్టింది—నేను తల పైకెత్తేసరికి రెడ్డి నావేపు చూస్తుండిన చూపు. తనకూ, తన పథకాలకూ వ్యతిరేకంగా తయారైన సన్నివేశాల్లో రెడ్డి చూచే చూపు అది. ఈ చూపుకూ, ఇంతకు ముందొక సారి ఇలాంటి సంఘటనలో రెడ్డి చూసిన ఇంకొక చూపుకూ ఎంతైనా బాంధవ్యం ఉంది. అది ఆరు నెలల క్రిందట, నే నీ కాలేజీకి వచ్చిన కొత్తల్లో.....

ప్రిన్సిపాలుగా, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంటుగా ఛార్జి పుచ్చుకున్న నాలుగు రోజులకే ఉపాధ్యాయుల విషయం—ముఖ్యంగా ఇంగ్లీషు ఉపాధ్యాయుల విషయం—చాలావరకు తెలిసివచ్చింది. 'మిల్టను' పాఠం కృష్ణారావు చెబుతుంటే తమకేం అర్థం కావటం లేదని బి. ఎ. సీనియరు వాళ్ళు చేసిన అభ్యర్థన దీనికి తోడైంది. ఫలితంగా బి. ఎ. క్లాసంతటికీ మిల్టనూ, షేక్స్పియరూ నేనే తీసుకున్నాను. అప్పట్లో నేను గమనించినదాన్నిబట్టి బియ్యేలో మంచి ఇంగ్లీషు వ్రాయగలవాళ్ళు అయిదారుమంది ఉండేవాళ్ళు. వాళ్ళు—కృష్ణ, డాక్టర్ చలపతి కూతురు నళిని, చలం, రెడ్డి వగైరాలు. కాని ఈ అయిదారు మందిలోనూ లిటరేచరుకు వచ్చేసరికి మరింత మెరుగైనవాళ్ళు ఒకరిద్దరే ఉండేవారు. వాళ్ళు కృష్ణ, నళిని. నే నా క్లాసు తీసుకోవటం ప్రారంభించిన ఇరవై రోజులకు రెండు సబ్జెక్టుల్లోనూ క్లాసు పరీక్షలు పెట్టాను. వాటిల్లో షేక్స్పియరు పేపర్లో నళినిది ఫస్టు మార్కు. కృష్ణ ఒక్క మార్కు తక్కువతో సెకండుగా వచ్చాడు. 'మిల్టను' పేపర్లో నళినీ, కృష్ణా ఇద్దరూ సమానమైన మార్కులతో, ఫస్టుగా వచ్చారు. ఆ సందర్భంలో నేను వాళ్ళిద్దరినీ నా ఆఫీసు రూముకు పిలిపించి, స్వయంగా అభినందించి, ఈ స్థాయిని ఇలాగే నిలబెట్టుకుని కాలేజీకి మంచి పేరు తేవాలని నొక్కి చెప్పాను

సార్లు నాకే ఆశ్చర్యం వేస్తుంటుంది. ఒక్కొక్కసారి నే నేమన్నా మారిపోతున్నానా, నేను అధిష్ఠించి ఉన్న ఉన్నత పీఠం నాలో అహాన్ని ఏమైనా ప్రజ్వలింపజేస్తున్నదా అని ఆత్మ పరీక్ష చేసుకుంటుంటాను కూడా. కాని అలాంటప్పుడు

## పరీక్ష

నే నిలా కరుకుగా వ్యవహరించవలసిన అవసరం కలిగించింది ఇక్కడి వాళ్ళేనని సమాధానం వస్తుం

కూడా.

నేకలా వ్రాసే పద్ధతిలో నళినికీ, కృష్ణకూ ఓ ముఖ్యమైన తేడా ఉంది. నళిని ఏ అంశం మీదైనాసరే వీలైనన్ని ఎక్కువ పుస్తకాలు చదివి ఆ విషయ గ్రంథ విస్తారాన్ని పూర్తిగా తన జవాబులో చూపించగలదు. ఇందాక జ్ఞాపకంచేసింది నిరంతర పరిశ్రమగా, చదివిన విషయాన్నంతా ఒక నియమిత పద్ధతిలో పేర్చి కూర్చుకునే నేర్పూ. కృష్ణ అలా కాదు. అతడు పుస్తకాలు ముఖ్యమైనవి మాత్రం చదువుతాడు. అయితే వాటల్లోంచి తను సేకరించిన విషయాన్ని సమగ్రంగా విమర్శించి, దాన్ని పాఠ్య గ్రంథంలోని భావానికి అన్వయించి సుష్టమైన వ్యాఖ్యానం చెయ్యగలడు. ఎందుచేతనో ఈ పద్ధతి నన్నెక్కువగా ఆకర్షిస్తుంది. అందుకనే, ఆ రోజు 'మిల్టను' పేపర్లో 'పేరడైజ్ లాస్ట్'ను ఇతిహాసంగా వర్ణిస్తూ కృష్ణ వ్రాసిన జవాబు నన్ను ముగ్ధుణ్ణి చేసింది. ఆ వ్యాసాన్ని మెచ్చుకుంటూ దాన్ని క్లాసులో అందరికీ చదివి వినిపించాను.

తనతో సమానంగా ఫస్టు మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని నేనిలా తనకన్నా ఎక్కువగా మెచ్చుకున్నందుకు నళిని ఏమీ అసూయపడలేదు. నా తత్వం పూర్తిగా తెలిసిన నళిని అలా అసూయపడదుకూడా. నేను కృష్ణ వ్రాసిన వ్యాసాన్ని చదివి వినిపించేటప్పుడు నళిని అడపాదడపా కొన్ని పాయింట్లు నోట్సులో వ్రాసుకుంటూ ఉండటం ఆ పిల్ల అసూయపడలేదనటానికి నిదర్శనం. అయితే నళిని అసూయపడని లోటును రెడ్డి తీర్చాడు. ఆ రెండు పేపర్లలోనూ రెడ్డికి బోర్డరు మార్కులే వచ్చాయి. అతడు అసూయపడ్డాడు. అప్పుడు, నేనా వ్యాసాన్ని చదువుతున్నంతసేపూ అతడు నావేపు ఓ రకంగా, విలక్షణంగా చూస్తూ కూర్చున్నాడు. జీవితంలో ఎందరినో చూచి ఉన్న నేను, ఆ చూపులో ఉన్న అంతర్యాన్ని తేలిగ్గా పసిగట్టగలను.

ఆ చూపుకూ, ఇప్పుడు నేను తల పైకెత్తేవరికి రెడ్డి నావేపు చూస్తూన్న చూపుకూ ఎంతైనా చుట్టరికం ఉంది....

వాచీ చూసుకున్నాను. రెండుంబావయింది. ప్యూన్‌ను పిలిచి, ఫ్లాస్కులోని కాఫీ గ్లాసులో పోసిమ్మని చెప్పి ఆలోచనలో పడ్డాను. ఈ కాలేజీలో ఉపాధ్యాయులకూ, విద్యార్థులకూ మధ్య ఇలాంటి విషమ సంబంధాలేమిటి? ఇక్కడికి బదిలీఅయి రాకముందు నేను కర్ణాకర్ణిగా విన్న వార్తలన్నీ పూర్తిగా కొట్టివేయదగ్గవి కావన్న మాట! యువకుల సంస్కృతికీ, భవిష్యత్తుకూ మెరుగులు దిద్దవలసిన కళాశాలల్లో పరిస్థితులు ఇలా ఉంటే ఇంతకన్నా ఘోరం ఏముంటుంది? వ్యక్తిగత సంస్కారాలే ఇంత అధోగతిలో ఉన్నప్పుడు, అవన్నీ గమనించకుండా కేవలం విద్యా విధానాన్ని, పరీక్షల్ని విమర్శించి లాభమేమిటి?

ప్యూను కాఫీ గ్లాసులో పోసి బల్లమీద పెట్టాడు. అది తీసుకుని కొద్ది కొద్దిగా చప్పరించ సాగాను. టైము రెండున్నర. మధ్యాహ్నం రెండునుంచి మూడువరకూ నాకు లంచ్‌కీ, విశ్రాంతికీ సమయం. ఇది కాలేజీ కంతటికీ తెలుసు. అందువల్ల ఈ వ్యవధిలో తోటి ఉపాధ్యాయులు గాని, విద్యార్థులు గాని నన్ను కలుసుకోవడానికి రారు.

కాఫీ పూర్తి చేశాను. గ్లాసు శుభ్రంచేసి పెట్టమని ప్యూన్‌ను ఆజ్ఞాపించి, ఆఫీసు కుర్చీలోంచి లేచి వెళ్ళి పక్కనున్న వాలు కుర్చీలో చేరగిలబడ్డాను. సహజంగానే నాలాంటి కాఫీ గత ప్రాణులైనవాళ్ళకు ఆ గ్లాసెడు నీళ్ళూ గొంతులో పడితే ఏదో కొత్త చైతన్యమూ, కొత్త ఆలోచనలూ వస్తాయి. అలాగే మామూలు ప్రకారం ఆలోచనా ప్రపంచంలో మునిగిపోబోయాను కాని, మళ్ళీ తమాయించుకుని, ప్రస్తుత వ్యవహారాల దిశలో పయనించడానికి మనస్సుకు కళ్ళెం వదిలాను.

కానీ—

ఇప్పటిదాకా ఆలోచించిన విషయాన్ని కార్యరూపంలో పెట్టటం తప్ప, కొత్తగా ఆలోచించవలసిన అవసరం లేదనిపించింది.

బెల్ నొక్కి ప్యూన్‌ను పిలిచాను. ప్యూను రాగానే బి. ఎ. సీనియరు క్లాసుకు వెళ్ళి కృష్ణను ప్రిన్సిపాలుగారు రమ్మన్నారని చెప్పి తీసుకు రమ్మన్నాను. ప్యూను వెళ్ళాడు.

ఇలాంటి వ్యవహారం అసలు ప్రిన్సిపాలుదాకా రానే రాకూడదు. వచ్చిందా, అంతు తేలవలసిందే. దీని పుట్టుపూర్వోత్తరాలన్నీ బయట పెట్టి, తీవ్రమైన చర్య తీసుకోవాలి. ఇందులో వాళ్ళూ వీళ్ళూ అని ఎలాంటి పక్షపాతమూ చూపను.

ఉక్క పోస్తూండటంవల్ల ఫాను వేగం ఎక్కువ చేశాను. మరి కాస్త హాయిగా ఉంటుందని టై విప్పి స్టాండుకు తగిలించి, అటూ ఇటూ పచార్లు సాగించాను.

కృష్ణ వచ్చాడు. నమస్కారం చేశాడు. నేను మామూలు ప్రకారం కుర్చీ చూపించి కూర్చోమన్నాను.

సంభాషణ ఎలా ప్రారంభించాలి? మామూలుగా విద్యార్థులతో గానీ, ఉపాధ్యాయులతో గానీ వ్యవహరించేటప్పటిలా అయితే, ఎలాగైనా మాట్లాడవచ్చు. కాని ఇదో సున్నితమయిన పరిస్థితి. జీవితంలోనూ, వృత్తి వ్యాపకాల్లోనూ ఆదర్శాలంటూ ప్రాకులాడే నాలాంటివాడికి— జీవిత సమస్యల్లో చాలా వాటిని కేవలం హృదయగతంగానే ఆలోచింపజూచేవాడికి— ఇదో గడ్డు క్షణం.



పరాజితుడు
చిత్రం—కేతినీడి భాస్కరరావు (విజయనగరం)

పైపెచ్చు నేను, ఇలాంటి విషయాల్లో మనం సంభాషించే వైఖరి, అవతలివాళ్ళు అనుభవ రహితులైన యువకులైనప్పుడు, అది వాళ్ళ మనో వ్యాపారంమీదా, ప్రవర్తనమీదా, ఆఖరుకు వాళ్ళ భవిష్యత్తుమీద కూడా ప్రభావించగలదన్న నమ్మకం కలవాణ్ణి. కృష్ణ నా అభిమాని. ఆప్తుడు. 'నా' అనే వాళ్ళు ఎవ్వరూ లేని కృష్ణ, నన్ను గురువుగానే గాక, బంధువుగా, ఆత్మీయుడుగా ఎంచుకున్నవాడు. అన్నిటినిమించి కాస్త 'సెంటిమెంటలిస్టు'. బరువైన అనుభవాలనూ, చేదైన నిజాలనూ ఎదుర్కోగల శక్తి తక్కువ.

మరో విషయం ఏమిటంటే—నా దృష్టిలో కృష్ణ ఎంత మంచివాడైనా, మానవ దౌర్బల్యం అందరిలోనూ సహజం. కృష్ణ నిజంగా తప్పు చేసి ఉన్నప్పుడు, అతడు నాకు గానీ, రాగల పరిణామాలకుగానీ భయపడి యథార్థాన్ని దాచకుండా చూడాలి. ఎవళ్ళ వ్యక్తిత్వాలకూ, ఎవళ్ళమీది వాత్సల్యాలకూ విలువనివ్వక, మంచి చెడ్డలను నిష్కర్షగా నిర్ధారించడమే ఇప్పటి నా కర్తవ్యం.

కృష్ణ మౌనంగా కూర్చున్నాడు.

"ఇప్పు డెవరి క్లాసు మీకు?" అని అడిగాను, అతడి కెదురుగా కుర్చీలో కూర్చుంటూ.

"కృష్ణారావుగారి క్లాసండి" అన్నాడు కృష్ణ.

నా కాశ్చర్యం వేసింది. కాని మరుత్రుటిలో తట్టిన ఆలోచనా ధాటికి ఆ ఆశ్చర్యం అదృశ్యమయింది. కొద్ది రోజుల క్రిందట ఓసారి ఇదే విధంగా కృష్ణను తీసుకురమ్మని ప్యూన్‌ను పంపితే, క్లాసు తీసుకుంటున్న కృష్ణారావు 'క్లాసు పూర్తి కానీ'అన్నాడు, నిర్మొగమాటంగా. ఆ ఒక్క మాటలోనే కృష్ణారావు మనస్తత్వాన్నంతా చదవచ్చు. అతడలా అనవలసిన అవసరంలేదు; ఎందుకంటే, ఒక సంస్థ అన్నాక, అది ఆ సంస్థలోని వాళ్ళందరి సహాయ సానుభూతులే పునాదిగా గలది. అలాంటి కృష్ణారావు, ఇప్పుడు ప్యూన్‌ను పంపగానే అడ్డు చెప్పకుండా కృష్ణను పంపినందుకు ఆశ్చర్యం వేసింది. కాని, తెరవెనక జరుగుతున్న నాటకానికి కృష్ణారావే సూత్రధారుడైనందువల్ల, కృష్ణను ఎందుకు పిలువనంపానో గ్రహించి అనుమతించి ఉంటాడు కాబట్టి ఆశ్చర్యపడవలసిన అవసరం లే దనిపించింది.

"ఎందుకో పిలిపించారు" అన్నాడు కృష్ణ జంకుగా.

ఆ ప్రశ్న నా ధోరణికి అడ్డుపడింది. అదే ధోరణిలో అయితే కృష్ణను పిలువనంపినప్పుడు కృష్ణారావు హావభావా లెలా ఉండినయ్యో కృష్ణను అడుగుదా మనిపించింది. కాని అలాంటి ప్రశ్న ఇప్పుడు నే నవలంబించవలసిన కర్కశత్వాన్ని తక్కువ చేస్తుం దనిపించడంవల్ల ఆ పని చేయలేదు.

"మిస్టర్ కృష్ణా! ఇప్పుడు నిన్నొక ముఖ్యమైన విషయం అడగాల్సి ఉంది" అని కృష కు

# పరీక్ష

సమాధానంగా అన్నాను.

కృష్ణ దిగ్భ్రమ చెందినట్లు కనిపించాడు. ఆ మాట ఆగ్నేయాస్త్రంలా తగిలినట్లుంది. అతణ్ణి నే నిలా కొత్తగా సంబోధించడం ఇదే మొట్టమొదటిసారి. అది నాకే పట్టింపుగా కనబడ్డది. కానీ, తప్పలేదు.

ఎలాంటి పిడుగు పడబోతుందో, ఎన్ని హృదయ ప్రపంచాలను కదిలించివేసే ప్రళయం రాబోతుందో నన్నంత ఆత్రుతగా నావేపు చూడసాగాడు కృష్ణ.

నేను చెప్పుకుపోయాను:

"మన వ్యక్తిగత బాంధవ్య మంతా ఒక పక్కకు నెట్టి ఉంచి, సమష్టి ధర్మాన్ని గురించి ఆలోచించవలసిన సమయం ఇది. నీకు సన్నిహితుడుగా కాక, కేవలం ప్రిన్సిపాలుగా నిన్ను అడుగుతున్నాను. ఇప్పుడు నువ్వూ అందుకు అనుగుణంగానే నాకు జవాబు చెప్పవలసి ఉంటుంది."

నా కంఠం మరింత గాంభీర్యా న్నలవరుచుకుంది. కృష్ణ ఉత్కంఠతో వినసాగాడు.

"నే నిప్పుడు వెల్లడించబోతున్న విషయం నీకు తెలిసే ఉంటుందేమో! తెలిసినా, తెలీకపోయినా అది ఎవ్వరికీ ఆహ్లాదం కలిగించే విషయం కాదు. ఏమయితేనేం, అది వెలుగులోకి వచ్చాక, కాలేజీ ప్రతిష్ఠకోసం దాన్ని పరిష్కరించవలసిన బాధ్యత నాపై ఉంది. విద్యార్థిగా నీ కాలేజీ ప్రతిష్ఠను నువ్వూ గణిస్తా వనుకుంటాను. ఆ బాధ్యతను గుర్తించిన వాడివైతే, నువ్వు నిజాయితీగా నే నడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ఇప్పుడు నీమీద ఓ ఫిర్యాదు వచ్చింది."

'ఫిర్యాదు' అనగానే కృష్ణ చలించాడు. మొహంలో భయం, దైన్యం గోచరించాయి. 'మెతక మనిషి' అనుకున్నాను నేను.

"నామీద ఫిర్యాదా!?" భయాశ్చర్యాలతో అడిగాడు కృష్ణ.

"అవును. నీమీద ఫిర్యాదు. వ్రాతమూలకంగా వచ్చింది. నీమీద నేరారోపణ చేసినవాడు రెడ్డి. నేరం—నువ్వు కాలేజీ లైబ్రరీలో పుస్తకాలు కొన్ని దొంగిలించావని. దీనికి నువ్వు సమాధానం చెప్పాలి. అయితే తొందరేంలేదు. నీకు వారం రోజులు గడువిస్తున్నాను."

ఇది చెబుతున్నంతసేపూ నేను ఎప్పుడోతప్ప కృష్ణ మొహంలోకి చూడటంలేదు. ఎందుచేతనంటే, కృష్ణలాంటి బెరుకు మనిషి, నేను తన ముఖ కవళికలను పరికిస్తున్నానని తెలిసి మరీ బెంబేలు పడిపోవచ్చు. ఫలితంగా, ఏమేమో మాట్లాడి, తనకు తానే న్యాయం చేసుకోలేకపోవచ్చు. అది వాంఛనీయం కాదు.

కాని, ఫిర్యాదును వివరించేటప్పుడు మాత్రం ఒక్కసారి కృష్ణ మొహంలోకి చూశాను. విషణ్ణంగా ఉన్నాడు. భయంగా, ముద్దాయిలా ఉన్నాడు. నాకు ఆశ్చర్యమూ, రవంత కోపమూ, సానుభూతీ కలిగాయి. కొంపదీసి కృష్ణ నిజంగానే ఆ పని చెయ్యలేదు గదా! అయినా అతడికి అంత అగత్యం ఏమిటి? కాలేజీ లైబ్రరీలో పుస్తకాలు పదిమంది 'రీసెర్చి' వాళ్ళకు సరిపడా ఉన్నాయి. దీనికి తోడు కృష్ణను నా సొంత లైబ్రరీలోంచి కూడా అవసరమైన పుస్తకాలు స్వేచ్ఛగా తీసుకు వెళ్తుండమని నేను చెప్పే ఉన్నానయ్యె!

నేను తన మొహంలోకి చూడగానే కృష్ణ బెదిరిపోయి తల వంచుకున్నాడు.

నే నన్నాను:

"నువ్వు ఈ పని నిజంగా చేశావో లేదో నాకు తెలియదు. కాని తప్పులు చెయ్యటం మానవ సహజం. చేసినప్పుడు వాటిని దాచిపెట్టకోకుండా పరిదిద్దుకోవడం మానవ ధర్మం. నువ్వు నిజంగా తప్పు చేసివున్న పక్షంలో నీ అంతస్తుకోసం ఆ తప్పును కప్పిపుచ్చుకుని కాలేజీ ప్రతిష్ఠకు కళంకం తీసుకురావని ఆశిస్తాను. విద్య, సంస్కారం కలవాడివి. ఇదంతా ఆలోచించగలవని నాకు తెలుసు. ఇన్నాళ్ళ సాన్నిహిత్యంలో నీ నిజాయితీ మీద నా కా మాత్రం నమ్మకముంది. అందుకే నీకు వారం రోజులు గడువిస్తున్నాను. ఈ లోపల ఎప్పుడేనా వచ్చి నువ్వు సంజాయిషీ చెప్పుకోవచ్చు. వెళ్ళు."

కృష్ణ మౌనంగా లేచాడు. అతడి మొహమంతా ఎఱ్ఱబడింది. కుర్చీలోంచి లేచి భారంగా రెండడుగులు వేశాడు. వెళ్ళబోయేవాణ్ణి ఆపి, "ఇంకొక మాట" అన్నాను.

కృష్ణ వెనక్కుతిరిగి బల్ల దగ్గరికి వచ్చాడు.

"నువ్వు చెప్పబోయే సమాధానాన్నిబట్టే భవిష్యత్తులో మన సాన్నిహిత్యాన్ని గురించి నేను ఆలోచించాల్సి ఉంటుంది. నువ్విప్పుడు నిజాయితీకి విరుద్ధంగా ప్రవర్తించడంగానీ, అబద్ధం చెప్పటం గానీ జరిగేపక్షంలో, ఇంతదాకా సాగిన మన మైత్రీబంధం ఇంతటితో సమాప్తం కాక తప్పదు."

వెళ్ళబోతున్న కృష్ణ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. నేనది గమనించనట్టుగా ఉండిపోయ్యాను. నాకు కూడా మనస్సు ఆర్ద్రమైపోయింది. కాని ఏం చెయ్యను? ఈ ఆర్ద్రతలకూ, అనుభూతులకూ అతీతమయిన ఒక అచంచల నిబంధనకు నేను అంకితమైపోయాను.

(సశేషం)

'నన్ను ముట్టుకోకు నా మాలకాకి' అన్నది నీ మతము, వంటగిన్నె నీ దైవము అయినంత కాలమూ నీవు ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందలేవు.

—స్వామి వివేకానంద